లింగంపల్లి రైల్వేస్టేషన్‌ను పరిశీలించిన కాశీనాథ్

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 6: లింగంపల్లి రైల్వేస్టేషన్‌ను దక్షిణ మధ్య రైల్వే జెడ్ఆర్‌సీసీయూ సభ్యుడు డీ. కాశీనాథ్ మంగళవారం సందర్శించారు. రైల్వేస్టేషన్‌లో నెల కొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కవరింగ్ ప్లాట్‌ఫాం లేకపోవడంతో 2,3,4 ప్లాట్‌ఫాంల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, కవరింగ్ ప్లాట్‌ఫాం అవసరం ఉందని ఈ సందర్భంగా పలువురు ప్రయాణికులు ఆయనకు తెలిపారు. 5 మంది కూలీలు ఉండాల్సిన స్టేషన్‌లో కేవలం ఒక్కరే అందుబాటులో ఉండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అసంపూర్తిగా ఉన్న పార్శిల్ కార్యాలయం భవనం త్వరతగతిన పూర్తిచేయాలని, రైల్వే స్టేషన్‌కు సరైన అప్రోచ్ రోడ్డు సౌకర్యం కల్పించాలని, లింగంపల్లి రైల్వే స్టేషన్ నుంచి బీహెచ్ఈఎల్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని, ప్రయాణికుల సౌకర్యార్థం లాక్ రూంను అందుబాటులోకి తీసుకురావాలని స్టేషన్ సిబ్బంది, ప్రయాణికులు సూచించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కాశీనాథ్ పేర్కొన్నారు. లింగంపల్లి స్టేషన్ మేనేజర్ ఏ.రాజు, చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ మధుకుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మంజీరా పైప్‌లైన్ పనులు పూర్తి చేయండి

మియాపూర్, ఫిబ్రవరి 6 :హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలో ఫ్లైఓవర్ నుంచి హుడా కాలనీ వరకు చేపట్టిన మంజీరా పైప్‌లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ జలమండలి ఎండీ సుదర్శన్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు జలమండలి ఎండీని మంగళవారం ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. పెండింగ్‌లో ఉన్న మంజీరా పైప్‌లైన్లను మంజూరు చేయాలని జగదీశ్వర్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకూడదు

వర్షంనీటి కాలువలను అభివృద్ధి చేయాలి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 6 : వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను కోరారు. మంగళవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీలు, బస్తీలలో తాగునీటి సమస్యలను పరిష్కరించే దిశగా పనులు చేపట్టాలన్నారు. మెగా ఇంజినీరింగ్ సంస్థ చేయాల్సిన 43 కి.మీ పైప్‌లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలని.. ఆయా ప్రాంతాల్లో ప్రజల సౌకర్యార్థం అందుబాటులో ఉన్న బోర్‌వెల్ బావుల వద్ద చిన్నచిన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. పార్కులలో బోరు బావులను బాగు చేయాలన్నారు. ఇప్పటికే చేపట్టిన పైప్‌లైన్ పనులన్నింటినీ ప్రారంభించి నెలాఖరులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ప్రాంతాల్లో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయిస్తానన్నారు. రోడ్ల కటింగ్, ఇతరాత్ర పనుల్లో జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు సమన్వయంతో పనిచేయాలని.. పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు.

క్యాంపు ఆఫీస్‌లో అధికారలతో సమీక్షలో ఎమ్మెల్యే కృష్ణారావు

ముంపు సమస్యలపై దృష్టిసారించండి..

రానున్న వర్షాకాలంలో ముంపు సమస్యలు తలెత్తకుండా నాలాల మరమ్మతు పనులపై ప్రత్యేక దృష్టినిసారించాలన్నారు. కూకట్‌పల్లి రంగధాముని (ఐడీఎల్) చెరువు క్రింద నాలా మరమ్మతులకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ముళ్లకత్వ చెరువు నుంచి కాముని చెరువు నుంచి మైసమ్మ చెరువు వరకు వర్షంనీటి కాలువను త్వరితగతిన పనరుద్ధరించాలని కోరారు. ఈ నాలాల పరివాహక ప్రాంతాలలో ముంపు సమస్యలు తలెత్తకుండా ఉండాలంటే యుద్ధప్రాతిపదికన పనులు చేయాలన్నారు. నియోజకవర్గంలో పలుచోట్ల చేపట్టిన పార్కులు, రోడ్లు, జీహెచ్ఎంసీ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసేయాలన్నారు.

ప్రొటొకాల్‌ను పాటించాల్సిందే..

అభివృద్ధి పనులు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలలో ఖచ్చితంగా ప్రొటొకాల్‌ను పాటించాలని అధికారులకు సూచించారు. కాలనీలు, బస్తీలలో ప్రజా సమస్యలపై ఎవరు ఫిర్యాదులిచ్చినా స్వీకరించి ఆ సమస్యలను పరిష్కరిస్తే తనకేమీ అభ్యంతరం లేదని ప్రజల సమస్యలు పరిష్కరించడమే తన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఎస్ఈ చిన్నారెడ్డి, ఈఈలు సత్యనారాయణ, గోవర్దన్, జలమండలి జీఎం ప్రభాకర్, ఏజీఎంలు, యూబీడీ డిప్యూటీ డైరెక్టర్ పద్మనాభం, ఏఈలు, కార్పొరేటర్లు మందడి శ్రీనివాస్‌రావు, పగుడాల శిరీషాబాబూరావు, సబీహాబేగం, పండాల సతీశ్‌గౌడ్, మహేశ్వరీ శ్రీహరి, ముద్దం నర్సింహ యాదవ్, ఆవుల రవీందర్‌రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు తూము శ్రవణ్‌కుమార్, పగుడాల బాబూరావు లు ఉన్నారు.

పార్కు పనులను వేగవంతం చేయాలి

కేపీహెచ్‌బీ కాలనీలో పార్కు అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 6 : కేపీహెచ్‌బీ కాలనీ 1, 2వ ఫేజ్‌లోని నేతాజీ పార్కు పనులను వేగవంతం చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం కేపీహెచ్‌బీ కాలనీ ధనలక్ష్మీ సెంటర్ వద్ద నేతాజీ పార్కు పనులను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీలో నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలాన్ని ప్రజల అవసరాల కోసం పార్కుగా అభివృద్ధి చేసే పనులను చేపట్టామన్నారు. ఇప్పటికే కాంపౌండ్ వాల్, పిల్లలు ఆడుకోవడానికి ఆట వస్తువులు, క్రీడా ప్రాంగణాలు, మొక్కలు, మహనీయుల విగ్రహాలు, విశ్రాంతి భవనాలను నిర్మించామన్నారు. కార్యక్రమంలో ఈఈ సత్యనారాయణ, డీఈ ఆనంద్, ఏఈ శ్రీనివాస్, స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ నేతలున్నారు.

ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటా..

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

జీడిమెట్ల డివిజన్‌లో నిర్వహించిన కృతజ్ఞతయాత్రలో కాలనీలవాసులకు కృతజ్ఞతలు తెలుపుతున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి6: కుత్బుల్లాపూర్ నియోజవకర్గం నుంచి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు తన జీవితాంతం రుణపడి ఉంటానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలో గోదావరిహోమ్స్, గాయత్రినగర్, బౌద్ధనగర్‌లో కృతజ్ఞతయాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా కాలనీలవాసులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కాలనీవాసులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి భరోసా సీఎం సహాయనిధి

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

ఎమ్మెల్యే గాంధీతో సప్తగిరి కాలనీవాసులు

మియాపూర్, ఫిబ్రవరి 6 : పేదల ఆరోగ్యానికి సీఎం సహాయ నిధి భరోసాగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండకు చెందిన మాలతికి అత్యవసర వైద్య సేవల నిమిత్తం సీఎం సహాయనిధి ద్వారా రూ.లక్ష ఆర్థిక సాయం మంజూరు పత్రాలను ఎమ్మెల్యే గాంధీ మంగళవారం తన నివాసంలో బాధిత కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో కాశీనాథ్, సలీం, బాబు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి..

హఫీజ్‌పేట్ డివిజన్ సప్తగిరి కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కాలనీవాసులు ఎమ్మెల్యే గాంధీకి విన్నవించారు. ఈ మేరకు మంగళవారం ఆయన నివాసంలో కలుసుకుని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. త్వరలోనే కాలనీలో పర్యటించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. కాలనీలకు అండగా నిలుస్తానని, మౌలిక వసతులను కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకట్, నందు, అర్జున్, శ్రీరాములు, శ్రీనివాస్, చెంచు రామయ్య, శ్రీధర్, వెంకటేశ్ పాల్గొన్నారు.

పెండింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలి

జడ్సీ అభిలాష అభినవ్

కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి6: కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం పరిధిలో ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేసేలా తగు చర్యలు తీసుకోవాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ సూచించారు. మంగళవారం సర్కిల్ కార్యాలయంలో పరిధిలో ఉపకమిషనర్ నర్సింహతో పాటు శానిటేషన్ విభాగం అధికారులు, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పలు సమస్యలపై సందర్శించి పరిశీలించారు. ప్రధానంగా జీవీపీ పాయింట్లను సందర్శించి చెత్తను ఎప్పటికప్పుడు షిఫ్టింగ్ చేయడంతో విచ్చలవిడిగా చెత్త వేయకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జీడిమెట్ల డివిజన్ పేట్‌బషీరాబాద్ అల్లంచెరువు సుందరీకరణ పనులను సందర్శించి సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తెచ్చేలా తగు చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వాటి పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

అల్లం చెరువును సందర్శించిన జడ్సీ అభిలాష అభినవ్

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

దుండిగల్,ఫిబ్రవరి6: అనుమానాస్పద స్థితిలో ఓ వివాహిత ఉరేసుకుని మృతిచెందింది. ఈ సంఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలోఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా, కపిలేశ్వరపురం మండలం, కోరుమిల్లి గ్రామానికి చెందిన సుంకర ఆదినారాయణ మూర్తి పెద్దకూతురు వీరగణికమ్మ(23)ను ఏడాదిన్నర క్రితం అదే గ్రామానికి చెందిన వింటి మణికంఠ అనే యువకుడి(28)కి ఇచ్చి పెద్దల సమక్షంలో సాంప్రదాయబద్ధంగా వివాహం జరిపించారు. మణికంఠ తన భార్య వీరగణికమ్మను తీసుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాశ్‌నగర్ డివిజన్ సూరారం కాలనీలోని కృషికాలనీలో కాపురం పెట్టాడు. మణికంఠ ప్రైవేట్ ఉద్యోగం చేస్తుండగా, వీరగణికమ్మ ఇంటివద్దే ఉంటోంది. మణికంఠ తన భార్యను కట్నం విషయంలో వేధింపులకు గురిచేసేవాడు. ఈ నేపథ్యంలో సోమవారం వీరగణికమ్మ ఉరేసుకుని బలవన్మరణం చెందింది. అయితే వీరగణికమ్మ మరణం పట్ల తమకు అనుమానాలు ఉన్నాయని ఆమె తండ్రి ఆదినారాయణ మూర్తి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. మణికంఠ, అతని సోదరుడు శ్రీరాంలు తనకూతురిని హత్యచేసి, ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని ఆరోపించాడు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి

మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్‌రాజు

దుండిగల్,ఫిబ్రవరి 6: ప్రజాసమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్‌రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు సంక్షేమసంఘాల ప్రతినిధులు, ప్రజలు, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద మంగళవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శన

మాదాపూర్‌లోని శిల్పకళా వేదికలో మంగళవారం కొండాపూర్ బచ్‌పన్ స్కూల్ వార్షిక వేడుకలు సందడిగా సాగాయి. వేడుకల్లో భాగంగా చిన్నారులు పలు సాంస్కృతిక ప్రదర్శనలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు సీహెచ్ శ్రీనివాస్ రావు, రాఘవి, నిషా వర్షిణి, రీజినల్ డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. *- కొండాపూర్, ఫిబ్రవరి 6*

సాంస్కృతిక సందడి..

మాదాపూర్‌లోని శిల్పారామంలో కొనసాగుతున్న నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పో – గాంధీ బుణాకర్ మేళాలో మంగళవారం వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన కళాకారులు తమ ప్రదర్శనలతో సందడి చేశారు. సంస్కృతి ముదాల్కర్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. కళాకారులు పవిక, అద్విత, మీనాక్షి, షణ్ముఖ ప్రియా, మమత, శ్రేష్ఠ, స్రవంతి, స్ఫూర్తిలు తమ నృత్యాలతో ఆకట్టుకోగా, ప్రముఖ నాట్య గురువులు వాణి రమణ ముఖ్య అతిథిగా హాజరై కళాకారులను అభినందించి, ఆశీర్వదించారు. *- కొండాపూర్, ఫిబ్రవరి 6*

పేకాటస్థావరంపై దాడి.. 14 మంది అరెస్ట్

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 6 : కేపీహెచ్‌బీ కాలనీలో పేకాట స్థావరంపై పోలీసులు ఆకస్మిక దాడులు చేశారు. సీఐ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. కాలనీ 6వ ఫేజ్‌లోని అను రెసిడెన్సీలో 14 మంది కలిసి పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు పేకాట ఆడుతున్న 14 మందిని అదుపులోకి తీసుకుని వారివద్ద రూ.1,56,650 నగదును, 13 సెల్‌ఫోన్లు, ప్లెయింగ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

శ్రీకృష్ణానగర్ సంక్షేమసంఘం అధ్యక్షుడిగా శివగుప్త



శ్రీకృష్ణానగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఆయన ప్యానల్ సభ్యులను అభినందిస్తున్న కేపీ.విశాల్‌గౌడ్

దుండిగల్,ఫిబ్రవరి 6: గాజులరామారం సర్కిల్, సూరారం డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణానగర్ సంక్షేమసంఘం అధ్యక్షుడిగా శివగుప్త ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం జరిగిన ఎన్నికల్లో శివగుప్త తన ప్రత్యర్థిపై 135ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన తనప్యానల్ సభ్యులతో కలిసి యువనేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, కాంగ్రెస్‌పార్టీ నాయకుడు కేపీ.విశాల్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ప్యానల్ సభ్యులు లక్ష్మణ్, అభిలాష్, కృష్ణారెడ్డి, యాదయ్య, శ్రీను, నవీన్, యోగి, శివ, నాయక్, శంకర్‌గౌడ్, లత, లక్ష్మి, కవిత, షీలా, దేవి తదితరులు పాల్గొన్నారు.

గుంతలను పూడ్చి.. ప్రమాదాలను నివారించి

స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ఎన్‌సీఎల్ వాసులు

కొంపల్లి ఎన్‌సీఎల్ కాలనీలో మరమ్మతులు చేయించుకుంటున్న కాలనీవాసులు

కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి6: కొంపల్లి మున్సిపాలిటీ పరిధి 12వ వార్డు ఎన్‌సీఎల్ నార్త్ కాలనీకి వెళ్లే ప్రధాన దారి పూర్తిగా గుంతలమయంగా మారింది. దీంతో కాలనీల నుంచి వచ్చిపోయే ద్విచక్రవాహనదారులు అదుపుతప్పి నిత్యం కిందపడిపోయిన సంఘటనలు నెలకొన్నాయి. దీంతో కాలనీవాసులు కొంపల్లి మున్సిపాలిటీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేశారు. అయినా ఎవరూ పట్టించుకోకపోవడంతో కాలనీలో ఉంటున్న బీజేపీ కొంపల్లి మహిళా మోర్చ అధికార ప్రతినిధి మాధురిశివాజీరాజు దంపతులు స్వచ్ఛందంగా తమ నిధులతో గుంతలమయంగా మారిన రోడ్డును కాంక్రీట్ వేయించి మరమ్మతులు చేయించారు.

వెండి బిందె బహూకరణ

నిజాంపేట్‌లోని మల్లికార్జునస్వామి(మల్లన్నగుడి) దేవాలయానికి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, బీఆర్ఎస్ అధ్యక్షుడు వాకలపూడి రంగరాయప్రసాద్, సులోచనా రాణి దంపతులు మంగళవారం కిలోవెండితో చేయించిన తీర్థపుబిందెను బహూకరించారు. కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు వాకలపూడి రవికిరణ్, ఏనుగుల శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ పూజారి గౌతం శర్మ తదితరులు పాల్గొన్నారు. *- దుండిగల్,ఫిబ్రవరి 6*

మెరుగైన వసతుల కల్పనకు కృషి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రజాప్రతినిధులు

మల్లంపేట్‌లోని 24వ వార్డులోఅభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నదుండిగల్ మున్సిపాలిటీ వైస్‌చైర్మన్ తుడుం పద్మారావు, కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ తదితరులు

దుండిగల్,ఫిబ్రవరి 6: ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని దుండిగల్ మున్సిపాలిటీ వైస్‌చైర్మన్ తుడుం పద్మారావు, కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధి 24వ వార్డు మల్లంపేట్‌లో రూ.70లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు, భూగర్భ డ్రైనేజీ పనులకు స్థానిక కౌన్సిలర్ కుంటి అర్కల అనంతస్వామి ముదిరాజుతో కలిసి మంగళవారం శంకుస్థాపన చేశారు. అంతకుముందు వార్డులోని బస్తీలల్లో పర్యటించిన నేతలు స్థానికుల సమస్యలను అడిగితెలుసుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మాదాసు వెంకటేశ్, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ వైస్‌ప్రెసిడెంట్ శామీర్‌పేట్ రంగయ్య, మల్లంపేట్ మాజీ ఉపసర్పంచ్ రాఘవేందర్‌గౌడ్, సీనియర్ నాయకుడు ఎంబరి ఆంజనేయులు పాల్గొన్నారు.

బహదూర్‌పల్లిలో..

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు బహదూర్‌పల్లిలో రూ.40లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు, భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు మంగళవారం మున్సిపాలిటీ వైస్‌చైర్మన్ తుడుం పద్మారావు, నియోజకవర్గం కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ, కౌన్సిలర్ బొంగునూరి నవనీతతో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మహేందర్‌యాదవ్, సాయియాదవ్, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు సగ్గిడి శ్రీనివాస్, ఎస్వీ.సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

సమీక్షసమావేశంలో నిజాంపేట్ మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి

దుండిగల్,ఫిబ్రవరి 6: పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి అన్నారు. ప్రగతినగర్‌లోని కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం మున్సిపాలిటీ కమిషనర్ రామకృష్ణారావుతో పాటు వివిధ విభాగాలకు చెందిన అధికారులతో మేయర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులతో పాటు పెండింగ్‌లో ఉన్న పనులపై ఆరా తీశారు. కార్పొరేషన్ పరిధిలోని రోడ్లు, భూగర్భ డ్రైనేజీ నిర్వహణ, పార్కులు, చెరువు, కుంటల అభివృద్ధిపై అధికారులు దృష్టిసారించాలన్నారు. రోడ్డు ప్యాచ్‌వర్క్ పనులు, శానిటేషన్, విద్యుత్ సంబంధిత పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే పునరుద్ధరించాలని సూచించారు. కార్యక్రమంలోమున్సిపాలిటీ ఇంజినీరింగ్, శానిటేషన్, టౌన్‌ప్లానింగ్, ఎలక్ట్రికల్, హార్టీ కల్చర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి

గంజాయి చాక్లెట్లు..ఎండు గంజాయి పట్టివేత

ఇద్దరు నిందితుల రిమాండ్

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 6: మేడ్చల్ ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు చేపట్టిన దాడుల్లో ఓ భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కూలీల వద్ద గంజాయి చాక్లెట్లతో పాటు ఎండుగంజాయి లభించింది. మేడ్చల్ ఎక్సైజ్ అధికారి కె.విజయభాస్కర్ కథనం ప్రకారం.. కొంపల్లిలోని జైన్ కన్‌స్ట్రక్షన్ శ్రీరామ గార్డెన్– 2లో నిర్మాణం జరుగుతున్న ప్రాంతంలోని కూలీలు ఉండే క్యాంపులో జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో 2.2 కిలోల గంజాయి చాక్లెట్లతో పాటు 750 గ్రాముల ఎండు గంజాయి లభించింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాజ్‌కుమార్, విమల్‌కుమార్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా.. నానక్‌రామ్‌గూడకు చెందిన నేహ అనే మహిళ వద్ద కొనుగోలు చేసినట్లు ఒప్పుకున్నారు. వీరిద్దరిపై కేసు నమోదు చేశారు. గంజాయితో పాటు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని, రిమాండ్‌కు తరలించారు. ఈ దాడుల్లో మేడ్చల్ జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె.మాదవయ్య, టాస్క్‌ఫోర్స్ సీఐ నర్సిరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

మాస్టర్స్ అథ్లెటిక్ పోటీల్లో సత్తా చాటాలి

కొండాపూర్, ఫిబ్రవరి 6 : జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్ పోటీల్లో రంగారెడ్డి జిల్లా మాస్టర్ అథ్లెట్లు సత్తాచాటి పతకాలను సాధించాలని రంగారెడ్డి మాస్టర్స్ అథ్లెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండా విజయ్‌కుమార్ అన్నారు. పీజేఆర్ స్టేడియంలో మంగళవారం అథ్లెట్లకు ట్రాక్ సూట్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నూనె సురేందర్, ట్రెజరర్ స్వాతి గౌడ్, అథ్లెట్స్ చిరంజీవులు, శివలీల, సైనిక, శైలజ, రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గానికి అభినందన

బాలానగర్, ఫిబ్రవరి 6 : ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ గంగపుత్ర సంఘం నూతన కార్యవర్గాన్ని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అభినందించారు. మంగళవారం గంగపుత్ర సంఘం నూతన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా మల్లికార్జునకాలనీలోని కార్పొరేటర్ నర్సింహయాదవ్ నివాసంలో ఆయనను కలిశారు. కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు జనార్దన్, ప్రధాన కార్యదర్శి అశోక్, గంగపుత్ర సంఘం దేవాలయ కార్యదర్శి పెంటయ్య, స్థానికులు భిక్షపతి, రాజు, సంజీవ, నారాయణ, శివ, నర్సింగ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జగద్గిరిగుట్టలో అభివృద్ధి హామీలకే పరిమితం

జగద్గిరిగుట్ట, ఫిబ్రవరి6: జగద్గిరిగుట్ట డివిజన్‌లో అభివృద్ధి, మౌలిక వసతులు ఎన్నికల హామీలకే పరిమితం అవుతున్నాయని సీపీఐ నేతలు విమర్శించారు. హెచ్ఎంటీ స్థలంలోబస్‌డిపో, మెడికల్‌కాలేజీ ఏర్పాటును డిమాండ్ చేస్తూ లాస్ట్ బస్టాపులో మంగళవారం రిలేనిరాహార దీక్ష చేపట్టారు. ఎన్నికల సమయంలో అన్నిపార్టీలు తమ మ్యానిఫెస్టోలో హామీలు ఇచ్చి ప్రభుత్వం ఏర్పడ్డాక మర్చిపోతున్నాయని విమర్శించారు. హరినాథ్, రాములు, నగేశ్, ప్రభాకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

That my client Smt. Laxmi Bai, w/o Surender Singh and 5 others have filed O.S.113/2023 on the file of VI Addl. District Judge, Ranga Reddy District at Kukatpally against Satyanarayan Singh and 58 others for partition, declaration and for perpetual injunction in respect of land bearing survey No.302, admeasuring Ac.12-04 gts and Sy.No. 115/13, admeasuring Ac.5-00 gts., both situated at Nanakramguda village, Ranga Reddy District, and survey No.341, admeasuring Ac.11-27 guntas, situated at Puppalguda village, Rajendra Nagar Mandal, Ranga Reddy District. The same is coming up for appearance of the defendants and the matter is posted to 8/2/2024.

That my client came to know two days back that Papa Singh (D-5), Maya Bai (D-6), Sankesh Singh (D-7), Arjun singh (D-8), Deepak Singh (D-13) and other defendants in all (19) members seems to have executed an agreement of sale with one Bharati Builders India Private Limited represented by its director Dupati Nagaraju and Golpur Shivaramakrishna for sale of land in survey No.302, admeasuring Ac.6-21.06 gts, survey No.303, admeasuring Ac.1-27.40 gts. In fact the land in Survey No. 302 is subject matter of O.S.No.113/2023.

That my client also further came to know that Defendant No.56 in the above suit M/S Ektha Western Windsor Park LLP is also proceeding to obtain a development agreement from some of the defendants in the said suit in respect of land bearing survey No.341 which is not legal.

Therefore the general public are hereby informed not to proceed with any sale transaction or development agreement pertaining to land bearing survey No.302 and 341 , situated at Puppal guda village now Gandipet Mandal,Ranga Reddy District, as the matter is subjudized before the civil court for partition and also cancellation of the registered sale deeds. Inspite of pendency of the said suit if the proposed purchasers/Builder intends to proceed to obtain a sale deed/DAGPA they shall be doing so on their own risk.

Hyderabad.
Date: 06/02/2024

Sd/- I. RAMESH
ADVOCATE
CHAMBERS AT:
"Sri Sai Nilayam", 9-1-19/48
Vinayak Nagar, Langer House
HYDERABAD-500008.
Mobile: 9246546715

LOSS OF SHARE CERTIFICATE

06-02-2024

Notice is hereby given that the Certificate number 31096 for 50 (fifty) equity shares with distinctive numbers 1426383 to 1426432 under folio 04643399 of LARSEN & TOUBRO LIMITED, standing in the name of SHRI RAYABHARAN RADHAKRISHNA have been lost or mislaid and the undersigned have applied to the Company to issue duplicate Share Certificate for the said shares. Any person who has a claim in respect of the said Shares should write to our Registrar KFin Technologies Limited, Selenium Tower B, Plot NO. 31-32, Gachibowli Financial district , Hyderabad-500032 within one month from this date else the Company will proceed to issue duplicate certificate(s).

RAYABHARAN RADHAKRISHNA
FLAT NO 101 BUDDHA'SVIRAJ HEIGHTS JP NAGAR, OPP: LANDMARK TOWERS BESIDES HDFC BANK MIYAPUR HYDERABAD-500 049